క్లుప్తంగా

ఇంటిగ్రల్ ఫౌండేషన్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఇంటిగ్రల్ ఫౌండేషన్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని కోరుతూ విద్యాశాఖ ఏడీకి శుక్ర వారం టీజీవీపీ నాయకులు మనోజ్, వరుణ్, సాయి వినతి పత్రం సమర్పించారు. ఈ సంద ర్భంగా అఖిల్ మాట్లాడుతూ.. సరైన మౌలిక సదుపాయాలు లేవని, భద్రత ప్రమాణాలు లేవని, వెంటనే స్కూల్ గుర్తింపును రద్దు చేయాలి డిమాండ్ చేశారు.

‘చలో విద్యుత్ సౌధ’కు తరలిన ఉద్యోగులు



నిజామాబాద్‌నాగారం: విద్యుత్‌శాఖ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన చలో విద్యుత్ సౌధ కార్యక్రమానికి జిల్లా నుంచి పెద్ద ఎత్తున విద్యుత్ ఉద్యోగులు, నాయకులు తరలివె ళ్లారు. శుక్రవారం విద్యుత్ జిల్లా జేఏసీ ప్రతిని ధులు రఘునందన్, పూదరి గంగాధర్, బాలేష్ కుమార్ నాయకత్వంలో నాయకులు, ఉద్యోగులు తరలి వెళ్లారు. హైద్రాబాద్‌లో జరి గిన మహాధర్నాను విజయవంతం చేశారు.

ప్రజాస్వామ్యం ఖూనీ



డిచ్‌పల్లి: ప్రస్తుత నాయకులు స్వార్థ రాజకీయా లకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని టీడీపీ నిజామాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు, రూరల్ అబ్జర్వర్ దేగాం యాదాగౌడ్ అన్నారు. డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలో శుక్రవారం నిర్వహిం చిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాకనే రాష్ట్ర ముఖచిత్రం పూర్తిగా మారిపోయిందన్నారు. ప్రస్తుత రాజ కీయ నాయకులు డబ్బు సంపాదనపై దృష్టి పెడుతూ స్వార్థప్రయోజనాలకు పాల్పడుతు న్నారని ఆరోపించారు.

ఆలయంలో శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పూజలు



ధర్పల్లి (ఇందల్వాయి): ఇందల్వాయి మం డలం గన్నారం వద్ద జాతీయ రహదారి పక్కన ఉన్న పెద్దమ్మ తల్లి ఆలయాన్ని శాసనమండలి డిప్యూటీ చైర్మన్, బీఆర్‌ఎస్ జిల్లా ఇంచార్జ్ బం డ ప్రకాష్ దర్శించారు. కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. గన్నారం, ఇందల్వా యి చెందిన ముదిరాజ్ కులస్తులు ఆయనకు స్వాగతం పలికి శాలువాలతో సన్మానించారు.

ఘనంగా జేష్ట లక్ష్మి పండగ



ధర్పల్లి: దుబ్బాకలో జేష్ట లక్ష్మి(జట్టక్క) పం డగను శుక్రవారం గ్రామస్తులు ఘనంగా నిర్వ హించారు. గ్రామంలోని మగవారు అందరూ ఉదయం 4 గంటలకు వారి గృహాల నుంచి పాత సామాన్లు, పాత బట్టలను తీసుకెళ్లి గ్రామ పొలిమేర దగ్గర పారేశారు. అనంతరం స్నానాలు ఆచరించి గ్రామదేవతల వద్దకు చేరు కున్నారు. కుటుంబంలోని మహిళలు గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, మం గళ హారతులతో ఇంటికి తీసుకెళ్లారు. దరిద్ర దేవతను సాగనంపి లక్ష్మీదేవిని గ్రామంలోకి ఆహ్వానించడమే ఈ పండగ ఉద్దేశమని గ్రామ స్తుల తెలిపారు. తమ గ్రామంలో ఈ పం డుగను 21 సంవత్సరాల అనంతరం ఘనంగా జరుపుకున్నామని గ్రామ పెద్దలు తెలిపారు.

రూ.12.45 లక్షలు పలికిన నడిపల్లి తైబజార్



డిచ్‌పల్లి: మేజర్ గ్రామ పంచాయతీ నడిపల్లి తైబజార్ వేలం రూ.12.45 లక్షలు పలికింది. శుక్రవారం సర్పంచ్ కులాచారి సతీష్‌రావు అధ్యక్షతన నిర్వహించిన వేలం పాటలో రూ.50 వేల చొప్పున డిపాజిట్ చెల్లించిన ముగ్గురు వ్యాపారులు తైబజార్ దక్కించు కునేందుకు పోటీ పడ్డారు. వారిలో అత్యధికం గా రూ.12లక్షల 45వేలు ధర పలికిన వహీద్ అలీ తైబజార్ వేలం హక్కులను దక్కించుకు న్నారు. తైబజార్ వసూలు 31 మార్చి 2024 వరకు చేసుకోవచ్చని పంచాయతీ కార్యదర్శి నిట్టు కిషన్‌రావు తెలిపారు.

అసంపూర్తిగా ‘మినీ ట్యాంక్ బండ్’



ఫుట్ పాత్‌పై మొలిచిన పిచ్చి మొక్కలు



వంతెన నిర్మించాల్సిన ప్రాంతం

- నిధులు లేక ముందుకు సాగని పనులు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

ధర్పల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పట్టణం తర హాలో ఆహ్లాదాన్ని పంచాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చెరువులను పర్యాటకంగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో మినీ ట్యాంక్ బండ్ పథకాన్ని అమలు చేస్తోంది. ముందుగా జిల్లాలో కొన్ని చెరువులను మినీ ట్యాంక్ బండ్‌గా నిర్మించాలని గతంలో నిధులు మంజూరు చేసి పనులను ప్రారంభించారు. కానీ నిధులు సరిపోకపోవడంతో చాలా చోట్ల అసం పూర్తిగా పనులు చేపట్టి వదిలేశారు. నిజామాబాద్ జిల్లాలో చెరువులపై మినీ ట్యాంక్ బండ్ నిర్మిం చాలని ముందుగా నగరంలోని రఘునాథ చెరువు, ఆర్మూర్‌లోని గుండ్ల చెరువు, భీంగల్‌లోని రథం చెరువు, ధర్పల్లి ఊర చెరువులపై మినీ ట్యాంక్ బం డ్ నిర్మించాలని 2016లో ప్రభుత్వం నిధులను మం జూరు చేశారు. కానీ ఇంతవరకు అనుకున్న స్థాయిలో పనులు పూర్తి కాలేదు. గత కొన్ని ఏళ్లగా వర్షాలు సమృద్ధిగా కురవడంతో చెరువులు నీటితో నిండి ఉన్నాయి.

సీసీ రోడ్డు వేయాలి

ధర్పల్లి ఊర చెరువుపై మినీ ట్యాంక్ బండ్ నిర్మిం చాలని 2016లో రూ.2.62 కోట్లతో నిధులు మం జూరు చేసి జూలై నెలలో పనులకు అప్పటి ఎంపీ కల్వకుంట్ల కవిత శంకుస్థాపన చేశారు. ఈ నిధు లతో కట్ట బలోపేతం, ఫుట్ పాత్‌పై టైల్స్ వేసి చుట్టూ రైలింగ్ వేశారు. నిధులు సరిపోకపోవడంతో కాంట్రాక్టర్ పనులను నిలిపేశారు. మినీ ట్యాంకు బండ్‌పై పూర్తిస్థాయిలో అలుగుపై వంతెన నిర్మాణం, కట్టపై సీసీ రోడ్డు, లైటింగ్ ఏర్పాటు, పార్క్ నిర్మించడం వంటివి చేపట్టడానికి అధికారులు మరో రూ.3 కోట్ల నిధులు అవస రమని అంచనా వేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. కానీ ఇంతవరకు నిధులు మంజూరు కాలేదని అధికారులు చెబుతున్నారు. ధర్పల్లి ఊర చెరువు గ్రామ నడి బొడ్డున ఉండడంతో సాయం కాలంలో ప్రజలు ఆహ్లాద వాతావరణం కోసం అధిక సంఖ్యలో వస్తుంటారు. ఫుట్ పాత్ పై పిచ్చి మొక్కలు పెరగడం, లైటింగ్ లేకపోవడంతో ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. చెరువు కట్టపై బెం చీలు, లైటింగ్ ఏర్పాటు చేయాలని పర్యాటకులు కోరుతున్నారు.

ఉత్తమ పంచాయతీలకు అవార్డుల ప్రదానం



మోపాల్‌లో పరిధిలోని 18 గ్రామాల పాలకవర్గసభ్యులను సన్మానిస్తున్న ఎంపీపీ లతా కుమారి

ఉత్తమ జాతీయ గ్రామ పంచాయతీల అవార్డులకు ఎంపికైన నిజామాబాద్ రూరల్ మండలం లోని గ్రామాలకు అవార్డులను శుక్రవారం ప్రదానం చేశారు. తొమ్మిది అంశాలలో ఉత్తమ సేవ లు అందించిన సర్పంచ్‌లను ఎంపీడీవోలతో పాటు ఎంపీపీలు, అధికారులు సన్మానించారు. పా లకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. – సాక్షి నెట్‌వర్క్



బీబీపూర్ సర్పంచ్ స్వరూపకు సన్మానం



గడ్కోల్ సర్పంచ్‌కు సర్టిఫికెట్‌ను ప్రదానం



అవార్డులు అందుకుంటున్న శ్రీనగర్ సర్పంచ్



ధర్పల్లిలో.. ఎంపీపీ సారికా హనుమంత్ రెడ్డి



జక్రాన్‌పల్లిలో..

కేంద్రాలు సజావుగా సాగేలా ఏర్పాట్లు



మాట్లాడుతున్న డీసీసీబీ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): యాసంగి సీజ న్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు సజా వుగా సాగేలా ఏర్పాట్లు చేపడుతున్నామని బోర్గాం (పి) సొసైటీ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ నల్ల చంద్రశేఖ ర్‌రెడ్డి, మోపాల్ సొసైటీ చైర్మన్ ఉమాపతిరావు పేర్కొన్నారు. శుక్రవారం బోర్గాం(పి), మోపాల్ సొసైటీల మహాజన సభ చైర్మన్ల అధ్యక్షతన నిర్వ హించారు. ఈసందర్భంగా సీఈవోలు కృష్ణ, సాయి కుమార్ నివేదికలను చదివి వినిపించారు. నివేది కలోని రైతుల సందేహాలను నివృత్తిచేశారు. అనం తరం చైర్మన్లు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురా వాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు జయకృష్ణారెడ్డి, చిన్నారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఈవో బాషాకు ఘన వీడ్కోలు



బాషాను సన్మానిస్తున్న పాలకవర్గం

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మోపాల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 35 ఏళ్ల పాటు విధులు నిర్వర్తించిన మాజీ సీఈవో ఎస్‌కే బాషాకు పాలకవర్గం శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈసందర్భంగా చైర్మన్ ఉమా పతిరావు మాట్లాడుతూ.. 35 ఏళ్లపాటు సొసైటీలో రైతులకు సేవలందించారని, ఆయన సేవలు మరు వలేనివన్నారు. ఎస్‌కే బాషా మాట్లాడుతూ పాలక వర్గం, ఉన్నతాధికారులు, రైతుల సహకారంతో అన్నదాతలకు సేవ చేసుకునే అవకాశం కలిగిందని పేర్కొన్నారు. వైస్ చైర్మన్ చిన్నారెడ్డి, సీఈవో సాయి కుమార్, డైరెక్టర్లు రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం



దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నేతలు

ఖలీల్‌వాడి: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ శుక్రవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ భవన్ వద్ద యువజన కాంగ్రెస్ నగర అధ్యక్షులు ప్రీతం ఆధ్వర్యంలో నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్‌సభలో మోదీ, అదానీ, అంబానీల సంబం ధాల గురించి ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గొంతు నొక్కడానికి బీజేపీ కుట్రపూరితంగా సభ్యత్వం రద్దు చేసిందని ఆరోపించారు. జిల్లా ఓబీసీ అధ్యక్షులు రాజ నరేందర్ గౌడ్, రాష్ట్ర ఎన్‌ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి విపుల్ గౌడ్, డీసీసీ డెలిగేట్ లవంగ ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు ఆత్మీయతను పంచాలి



జోషికి పురస్కారం అందజేస్తున్న వక్తలు

నిజామాబాద్ సిటీ: తల్లిదండ్రులకు ఆత్మీయతను పంచాలని, వారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ప్రముఖ ధార్మిక వేత్త, కవి మేడిచర్ల ప్రభాకర రావు అన్నారు. శుక్ర వారం స్థానిక గీత భవనంలో తెలం గాణ గాయత్రీ ధార్మిక సాహితీ సేవా సంస్థ ఆధ్వ ర్యంలో స్వర్గీయ జనగామ రాజమౌళి శర్మ జ్ఞాప కార్థం పురోహిత, అర్చక సేవ రత్న పురస్కారం అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర రావు మాట్లాడుతూ.. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సేవా రత్న పురస్కారాలు అందజేయడం అభినందనీ యమని అన్నారు. పురస్కార గ్రహీతలు నిర్మల్ గుణవంతు రావు జోషి, ఇందల్‌వాయి కందలై రాజ గోపాలచారి, వీపీ చందన్ రావు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ

నిజామాబాద్‌అర్బన్: నగరంలో పులాంగ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను శుక్రవారం వివేకానంద యూత్ సభ్యులు పంపిణీ చేశారు. తెలంగాణ స్టేట్ బార్ అసోసియేషన్ కౌన్సిల్ జన రల్ సెక్రెటరీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. భావి తరాలు వివేకానంద స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని సమ సమాజ స్థాపనకు ఎల్లవేళలా కృషి చేయాలని సూచించారు. కొండూర్ సర్పంచ్ అశోక్ ఉన్నారు.

గన్ గౌర్ శోభాయాత్ర



నిజామాబాద్ సిటీ: నగరంలో సిఖ్వాల్ బ్రాహ్మణ మహిళా మండలం ఆధ్వర్యంలో గన్ గౌర్ శోభా యాత్ర ఘనంగా జరిగింది. శుక్రవారం నగరంలోని రాంగోపాల్ వీధిలో సత్యనారాయణ స్వామి గుడి నుంచి మార్వాడి మహిళలు గోదాంరోడ్డు, దేవి రోడ్డు, కుమార్‌గల్లీల మీదుగా మార్వాడిగల్లీ సత్య నారాయణ గుడి వరకు గన్ గౌర్ శోభాయాత్ర నిర్వ హించారు. గన్ అంటే శివ, గౌర్ అంటే పార్వతి. అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు నిర్వహిం చారు. ప్రతి సంవత్సరం హోలీ పండుగ తర్వాత రెండవ రోజు నుంచి గన్ గౌర్ పూజలు ప్రారంభి స్తారు. పెళ్లయిన మహిళలు తమ భర్తలు నిండు నూరేళ్లు, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని, పెళ్లి కాని యువతులు మంచి భర్త రావాలని పూజలు చేస్తారు.

హొన్నాజీపేటలో విద్యార్థుల ర్యాలీ



ధర్పల్లి: హొన్నాజీపేట్‌లో శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. ముం దుగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ చేపట్టి సబ్ సెంటర్ వద్ద గ్రామస్తులకు అవగాహన కల్పిం చారు. క్షయ వ్యాధిని అవగాహనతో జయించవచ్చ ని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని సిరికొం డ మండల వైద్యాధికారి అరవింద్ తెలిపారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ధర్పల్లి(ఇందల్వాయి): ఇందల్వాయి తండాలో రూ.9 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను ఎంపీపీ రమేశ్ నాయక్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ చంద్ర నాయక్, ఉప సర్పంచ్ సుందర్ నాయక్, తది తరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులను ఎంపీపీ కుంచాల విమల, జెడ్పీటీసీ సభ్యులు పాట్కురి తనుజా శ్రీనివాస్‌రెడ్డిలు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కం చంద్రకళ, ఉపస ర్పంచ్ జక్కం బాల్‌కిషన్, ఎంపీటీసీ సభ్యులు గడ్డం గంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

మురుగు ముందుకు కదిలేలా చూడండి



కోటగల్లిలోని డ్రైనేజీ దుస్థితి

నగరంలోని 25వ డివిజన్‌లోని కోట గల్లీలో ట్రాన్స్‌ఫార్మర్ పక్కన పైపులైన్ అడ్డంగా ఉండడంతో మురికి కాలువలో చెత్త నిండిపోయి దుర్వాసన వస్తుందని కాలనీవాసులు వాపోతున్నారు. చెత్త తీయ డానికి కూడా ఎవరూ రావడం లేదని, అప్పుడప్పుడు తామే దోమలు రాకుండా గడ్డిమందు, మురికికాలువను శుభ్రం చేసు కుంటున్నామని తెలిపారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

ప్రశ్నించాల్సిన అధికారి పేరు: **నటరాజ్ గౌడ్,** సానిటరీ ఇన్‌స్పెక్టర్

ఫోన్ నంబర్ : **78159 57095**

అక్రమంగా ఇంటి నిర్మాణం

- నాలుగేళ్లుగా టాక్స్ చెల్లించని వైనం



కొలతలు తీసుకుంటున్న రెవెన్యూ అధికారులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 41వ డివిజ న్‌లో వసంత్‌నగర్ రోడ్డులో అశోక్ అనే వ్యక్తి వాణిజ్య అవసరాల నిమిత్తం ఓ ఇంటిని నిర్మిం చారు. ఆ ఇంటికి, దుకాణాలకు నాలుగేళ్లుగా ఎలాంటి టాక్స్ చెల్లించకుండా నడిపిస్తున్నారు. ఈ ఇంటి వెనుక ఉన్న అనురాధ అనే మహిళకు చెందిన స్థలాన్ని కూడా కబ్జా చేసి నిర్మించడంతో ఆమె మున్సిపల్ అధికారులకు రాతపూర్వకంగా శుక్రవారం ఫిర్యాదు చేసింది. ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి ఇంటికి కొలతలు వేశారు. ఇంటి నిర్మాణం ఎప్పుడు జరిగిందో అప్పటి నుంచి 100 శాతం అదనంగా టాక్స్ చెల్లిం చాల్సిందేనని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లం ఘించినందుకు జరిమానా కూడా చెల్లించాల న్నారు. తన భూమిని అశోక్ కబ్జా చేసి ఇంటి నిర్మాణం చేపట్టారని, దీనిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని అనురాధ విన్నవిం చారు.

టీబీపై పోరాటం మనందరి బాధ్యత



అవగాహన కల్పిస్తున్న ఎంఎల్‌హెచ్‌పీ శివకృష్ణ, డాక్టర్ మానస

డిచ్‌పల్లి: టీబీ(క్షయ) వ్యాధిపై పోరాటం మనందరి బాధ్యతగా భావించాలని ఎంఎల్‌హెచ్‌పీ శివకృష్ణ సూచించారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సం దర్భంగా శుక్రవారం నడిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శివకృష్ణతో పాటు డాక్టర్ మానస టీబీపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ..గతంలో సరైన మందులు లేక ఏటా వేలాది మంది ఈ వ్యాధితో మరణించేవారన్నారు. అయితే ప్రపంచవ్యాప్తంగా టీబీని పూర్తిగా నయం చేసే మందులు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయ న్నారు. రెండు వారాలకు మించి తగ్గకుండా దగ్గు, రాత్రిపూట జ్వరం, చెమటలు, బరువు తగ్గడం, ఆకలి మందగించడం తదితర లక్షణాలుంటే టీబీ అయ్యే అవకాశం ఉంటుందన్నారు. దగ్గరలోని ప్రభుత్వ ఆస్పత్రికి వెళితే ఉచిత తెమడ పరీక్ష నిర్వహించి టీబీ వ్యాధి ఉందో లేదో నిర్ధారిస్తారని తెలిపారు.

సమాచారం..

26న ఉచిత వైద్యశిబిరం

నిజామాబాద్‌నాగారం: పద్మశాలి సంఘం(కోట గల్లి) తర్ఫ ఆధ్వర్యంలో ఈ నెల 26న కోటగల్లీలోని జిల్లా పద్మశాలి సంఘ భవనంలో ఉచిత వైద్య శిబి రాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష కార్యద ర్శులు ఇప్పకాయల సుదర్శన్, గొంట్యాల రమేశ్ శుక్రవారం తెలిపారు. శాలిని హార్ట్ హాస్పిటల్ సౌజ న్యంతో శిబిరం నిర్వహిస్తున్నట్లు రోగులకు అవసర మైన పరీక్షలు చేసి మందులు ఇస్తామని తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,500	వెండి (కిలో)	71,000
22 క్యారెట్స్	54,973		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	క్యాప్సికం	50	70
బెండకాయ	50	70	గాజరుగడ్డ	15	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	60
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	40	60	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	20	40	గోబిపువ్వు	20	40
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	60			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	230
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్-1- జాన్ విక్ చాప్టర్-4 - 10.15 ,4.10, 10.20
బలగం -1.20 ,7.30
స్క్రీన్-2- జాన్ విక్ చాప్టర్-4-1.10
రంగమార్తాండ-1.40,7.40,10.40
స్క్రీన్-3- దాస్ కా దమ్కీ - 10.30, 1.30, 4.30, 7.30,10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1- జాన్ విక్ చాప్టర్-4(తెలుగు),12.00
జాన్ విక్ చాప్టర్-4(ఇంగ్లీష్),3.30,7.00,10.30
స్క్రీన్-2 - రంగమార్తాండ-12.05
దాస్ కా దమ్కీ-3.20 ,10.00
జాన్ విక్ చాప్టర్-4 (తెలుగు)-6.30
స్క్రీన్-3- కోస్టి -(తెలుగు)-10.20,1.20
గీతసాక్షిగా -(తెలుగు),4.05
రంగమార్తాండ -(తెలుగు)7.00,10.15
స్క్రీన్-4- తు జాతి మే మక్కర్(హిందీ),1.05
బలగం-(తెలుగు),4.35,10.20
ఫజామ్..ప్యూరీ ఆఫ్ ది గాడ్స్,7.25

దేవి	దాస్ కా దమ్కీ
నటరాజ్	కోస్టి (తెలుగు)
లలితామహల్	రంగమార్తాండ
విజయ్	బలగం

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎం. మధుసూధన్ (ACO) : 9951027699
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాజేంద్ర : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776 & బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ వి. మల్లికార్జున (ACM) : 70955 23222
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899